మెడిపండు

పవన్

మడిబట్ట తడిపి, ఆరేసుకోవటానికి బావి దగ్గరకు బయలుదేరిన సుబ్బమ్మగారు, వంటిదాన్ని శుభ్రం చేయడానికి రెక్కపుచ్చుకుని, బయటికి వచ్చిన కామేశ్వరి, బాత్‌రూంకి వెళ్లబోతున్న శేషగిరి, టూత్ బ్రెష్ నోట్లో పెట్టుకుని, బాదంచెట్టు క్రింద పళ్లు తోముకోవడానికి వచ్చిన సౌదామిని ఈ నలుగురి కళ్లూ ఒక్కసారిగా నూతి చప్టాలో గళ్లలుంగీ మోకాళ్ల వరకు మడుచుకుని, కట్ బనీను వేసుకుని, బావిలోంచి బకెట్టుడు నీళ్లు లాక్కుని ముఖం కడుక్కుంటున్న ఆరడుగుల అందమైన విగ్రహం మీద నిలిచిపోయి, తరువాత "ఎవరీతను?" అన్నట్లు ఒక జత కళ్లతో ఒక జత కళ్లు ప్రశ్నించుకుంటూ వుండగా ఆ అందమైన విగ్రహం హుందాగా అడుగులు వేసుకుంటూ, దొడ్లో అనసూయమ్మ వుంటున్న రేకుల షెడ్డు గదిలోకి వెళ్లింది. దాంతో ఆ నాలుగు జతల కళ్లు ఆశ్చర్యంగా అటే చూస్తూ, "ఏమిటీ ఆ వంటావిడకు ఇంత అందమైన కొడుకు వున్నాడా! లేక చుట్టమా? ఆమెకు ఎవరూ వున్నట్లు లేరే! ఏమౌతాడో?" అనుకుంటూ ఎవరి పనుల్లోకి వాళ్లు వెళ్లిపోయారు.

ఇంటావిడ సుబ్బమ్మగారు స్నానం చేసి, తడి బట్టలో సూర్యనమస్కారాలు చేసుకుంటూ వుండగా, ఆ ఆరడుగుల అందమైన గళ్లలుంగీ మళ్లీ నూతి దగ్గరకు వచ్చి, నీళ్లు తోడుకుని స్నానం చేస్తున్నాడు. పచ్చగా, దబ్బ పండులా వున్న అతన్ని చూసి, ముచ్చటవేసి, సుబ్బమ్మగారు చేసే సూర్యనమస్కారాలు ఆపేసి, అతనికేసే చూస్తూ, "తాయారుకి ఇటువంటి మొగుడు దొరికితే బాగుండును!" అనుకుంటూ వుంది.

అప్పుడే స్నానం చేసి, బాత్‌రూమ్‌లోంచి బయటకు వస్తున్న శేషగిరి నూతి దగ్గర స్నానం చేస్తున్న అతని, బలిష్టంగా అరటి దూటల్లా వున్న కాళ్లని, తెల్లని, గుండ్రటి భుజాలు చూసి, అప్రయత్నంగా తన కాళ్లూ భుజాలు చూసుకున్నాడు. సన్నగా, నల్లగా, పొంజారిన కప్పెల్లా కాళ్లు, బనీను చిరుగుల్లోంచి నిక్కపొడుచుకుని, తొంగి చూస్తున్న చిరు ఎముకలు, ముప్పై ఏళ్లకే ముడతలు పడ్డ చర్మాన్ని చూసుకుని, సిగ్గుతో కుచించుకుపోతూ, పైకి మడుచుకున్న కుళ్లు లుంగీని కిందకు జారవిడిచి, భుజం మీద వున్న తువ్వాలును నిండుగా కప్పుకుని, వడివడిగా అడుగులు వేస్తూ, "ఒరేయ్ శేషుగా! నీలాగా పెళ్లి కావలసిన చెల్లెలు, చదువు చెప్పించవలసిన తమ్ముడు, అదీగాక తెల్లవారింది మొదలు అవిలేవు ఇవి లేవు అని సతాయించే భార్య అనబడే మెడకొక గుదిబండ, పాలడబ్బాల కోసం గోలపెట్టే వంశోద్ధారకు లనబడే రాక్షసులు. చెరుకు గడను నమిలినట్లు నమిలి అతన్ని పీల్చి పిప్పిచేయడానికి వుండి వుండరు. అందుకనే అతను అంత అందంగా, ఆరోగ్యంగా వున్నాడు." అని తనపై తానే జాలి పడి, సానుభూతి చూపించుకుని, సమాధాన పడుతూ, ఇంట్లోకి వెడుతూ వుండగా, అరటికాయ కూర్లోకి ఆవనూరుతున్న భార్య కామేశ్వరి రెప్పవాల్చకుండా, నూతికేసి చూస్తూ వుండటం చూసాడు. దాంతో వొళ్లు మండి

పోయింది. పళ్ళు పటపట కొరుక్కుంటూ, "సిగ్గూ ఎగ్గూ లేకుండా, ఇద్దరి బిడ్డల తల్లివై వుండి, పరాయి మగాడికేసి, గుడ్లు మిటకరించుకు చూస్తుందా? ఇదేనా పతివ్రతా లక్షణం?" అనుకొంటూ కొరకొరా భార్యకేసి చూస్తూ, వంటింట్లోకి వెళ్ళాడు. కిరసనాయిల్ స్టవ్ మీద పులుసు పొంగి, పొయ్యిలో పడుతోంది. "ఇదిగో నిన్నే! ఆ రోటిదగ్గరెంతసేపలా తగలడతావ్? పులుసంతా పొంగి తగలడుతోంది." అంటూ కేకేశాడు. ఆవముద్ద చేత్తో వూడ్చి పట్టుకువచ్చి, "అలా గావుకేకలు పెట్టకపోతే స్టవ్ తగ్గించకూడదూ? తెలివి!" అంటూ స్టవ్ తగ్గించి. ఆవముద్దని కూరలోవేసి, కలపసాగింది కామేశ్వరి.

అదే సమయంలో తన గదిలో కిటికీదగ్గర నుంచుని, జడ వేసుకుంటున్న సౌదామిని నూతిదగ్గర స్నానం చేస్తున్న అతన్ని చూసీ, చూడనట్లు మధ్య మధ్య అతనికేసి చూస్తూ, ఇటు తెలుగు, అటు హిందీ సినిమాల హీరోల సుందరిని నెమరు వేసుకోసాగింది. తరువాత ఎవరి పనులలోకి వారు, ఎవరి ఆఫీసులకి వారు వెళ్ళిపోయినా, "అనసూయమ్మకు ఏమౌతాడు? ఎవరీతను?" అన్న ప్రశ్న అందరి బుర్రల్లోనూ దొలుస్తూనే వుంది.

అనసూయమ్మ ఉదయం అయిదున్నరకి జడ్జీగారింటికి వంటకి వెళ్ళి మళ్ళీ రాత్రి పదింటికి వస్తుంది. పెళ్ళికాని సౌదామిని, ఇద్దరి బిడ్డల తల్లైనా పటుమని పాతికేళ్ళులేని కామేశ్వరి పరాయి మగాడ్ని ఏమడుగుతారు? శేషగిరికి అతన్ని చూడటానికే సిగ్గుగా వుంది. పైగా అతన్ని చూస్తే అసూయగా కూడా వుంది. ఇంకేమడుగుతాడు?

అనసూయ అద్దెకి వచ్చి నాలుగునెల్లైనా అద్దెకిచ్చిన్నాడు తప్ప సుబ్బమ్మగారు మళ్ళీ మాట్లాడలేదు. ఆ గదిలోకి తొంగిచూడలేదు. మాట్లాడవలసిన అవసరం కూడా కలగలేదు. అద్దెకూడా ఠంచనుగా ఫస్టు తారీఖునాడు అనసూయమ్మే తెచ్చి ఇస్తోంది. ఇప్పుడు తనకు తానుగా వెళ్ళి, ఆ పిల్లాడిని అడగటానికి ఏమిటోలాఅనిపించింది సుబ్బమ్మగారికి." ఆ; ఈరోజు కాకపోతె రేపైనా తెలియకమానదు. ఎవరైతే ఏం లెమ్మని వూరుకుంది.

సాయంత్రం కామేశ్వరి పప్పు రుబ్బుతూ వుండగా అతను నీట్‌గా డ్రస్ వేసికొని, బయటకు వెళ్తున్నాడు. అప్పుడేఆఫీసునుండి వస్తున్న సౌదామిని అతను ఏదో ఆలోచిస్తున్నట్టుగా, పరధ్యానంగా అడుగులు వేస్తూ వుండటం క్రీగంట చూసింది. అతని ముఖంలో అంత ఉత్సాహం కన్పించలేదు. "బహుశా అతనికి ఉద్యోగం వుండి వుండదు." అనుకుంది. రాత్రి పదిగంటలవరకు పత్రిక చదువుతూ కూర్చున్న సౌదామినికి అనసూయమ్మ వచ్చి, "ఒరేయ్! అబ్బాయ్! భాస్కరం!" అంటూ తమ రేకు తలుపు కొడుతూ వుండటం విని పించి, అతని పేరు భాస్కరం అనీ, బహుశా ఆవిడ కొడుకే అయివుంటాడని అనుకుంటూ పత్రిక దాచేసి, నిద్రలోనికి జారిపోయింది.

* * *

తెల్లవారి సుబ్బమ్మగారు స్నానానికి బయులుదేరేసరికి సరిగ్గా అతడు నూతి దగ్గర నిన్నట్లాగే ముఖం కడుక్కుంటూ, జడ్జీగారింటికి వెళ్ళబోతున్న అనసూయమ్మతో, "అమ్మా! ఈ రోజు కొంచెం తొందరగా రా!" అంటున్నాడు. దాంతో అతను అనసూయమ్మ కొడుకేనని నిర్ధారణ చేసుకుంది, సుబ్బమ్మగారు. ఆవిడకో కొడుకు ఉన్నట్లే తెలియదు. ఎక్కడో చదువుకుంటూ వుండి వుంటాడు. వంటలక్క కొడుకైతే ఏం? తాయారుకి ఎంతమంది కుర్రాళ్ళనో చూపించి ఒక్కరికోసూ ఇంత అందం, తీరీ లేనేలేవు పోనీ ఇతన్ని తాయారుకి చేసుకుంటేనో?...తప్పేముంది? తాయారుకి చేసుకున్నాక లక్షాధికారి సుబ్బమ్మగారి అల్లుడంటారు కానీ. వంటలక్క కొడుకని ఎవ్వరూ అనలేరు నిజానికి కాస్తలో కాని పిల్లాడ్ని తెమ్మకుంటేనేనయం! లేకపోతే నల్లటి తాయారుని, మొగదక్షతలేని తనను లెక్కచేయరు" అనుకుంది.

* * *

తెల్లటి సుబ్బమ్మగారికి నల్లటి తాయారు పుట్టగానే మొదట ఏడుపు వచ్చింది. ఆవిడ భర్త నలుపే! మరి భర్త పోలిక తాయారుకి వచ్చింది. ఆయన "ఈసారి పుట్టిన బిడ్డకి నీ పోలిక వస్తుందిలే, సుబ్బూ!" అంటూ ఓదార్చేడు. కాని మరో బిడ్డ పుట్టకుండానే ఆయన హఠాత్తుగా ఆవిడని గంగాభాగీరథి చేసి పోయేడు. అన్నం చొరవేకానీ అక్షరం చొరవలేని తాయారు ఏడవ తరగతిలోనే హఠం వేసుక్కూర్చుని, చూస్తూ వుండగానే

విజ్ఞానం : వికాసం

"ఓ జోన్" మండలానికి సూర్యుని ప్రమాదం

భూమి చుట్టూ ఉండే ఓ జోన్ కవచాన్ని దెబ్బతీసే మరొక అపరాధిని కొత్తగా కనుగొన్నారు. ఈ అపరాధి ఎవరోకాదు. సాక్షాత్తు సూర్యుడే.

సూర్యుడు శక్తిమంతమైన ప్రోటాన్లను వదులుతుంటాడు. ఇవి భూ వాతావరణంలో రకరకాల ప్రక్రియలను సృష్టిస్తుంటాయి. సూర్యుని ప్రోటాన్లకు ఢీకొని బయటపడిన ఎలెక్ట్రాన్లు గాలిలోని మాలిక్యూల్స్‌తో ఢీకొంటాయి. వరుసగా ఈ విధంగా జరిగే ప్రక్రియలద్వారా నత్రజని, అమ్లజనిలో ఓ జోన్ కలిసి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతుంది. ఈ నైట్రిక్ ఆక్సైడ్ భూలోకంలో ప్రాణికోటికి రక్షణ కవచంగా ఉపయోగపడుతున్న ఓ జోన్ పొరను దెబ్బ తీస్తుంది. కనుక ఓ జోన్ పొరకు ప్రమాదకరంగా పరిణమించే మానవ చర్యల నన్నిటినీ నివారించి నప్పటికీ, సూర్యుని నుంచి అటి ప్రమాదం ఉండనే ఉన్నది.

గుర్రంలా ఎదిగిపోయి, చిన్నపిల్లలమధ్య కూర్చోవటానికి బిడియంగా వుండి, "ఇక స్కూలుకు పోను" అని మొరాయించింది.

ఇపుటికాలం కుర్రకుంకలు పిల్లకి ఏదో ఒక క్వాలిఫికేషన్ వుండేకాని చేసుకోమని మంకుపట్టు పట్టుక్కూర్చుంటున్నారని ఆ నోటా ఈ నోటా విని, తాయారునీ చదువుల సరస్వతి చేయటం ఎలానూ అసాధ్యం కనుక ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మిలాగ సంగీత సరస్వతినైనా చేద్దామని ఒక మంచిరోజు చూసి, హార్మోని పెట్టికొని, పంతుల్ని పెట్టింది. పంతులు లోపమేమీ లేకుండా రెండుపూటలా వచ్చి, చెప్తూనే వున్నాడు కానీ, ఏడాది కావస్తున్నా సా. పా సా. లతో శ్రుతి కలపటానికి తంటాలు పడుతూనే వుంది తాయారు పెళ్ళికి ఎదిగి కూర్చున్న నల్లటి తాయారుకు దబ్బపండులాంటివాడ్ని చూసి, చేస్తే తెల్లటి పిల్లలు పుడతారని ఆవిడ లాజిక్. నల్లటి తాయారుకి దబ్బపండు



సత్వర నివారణకు
తీసుకోండి బలీయమైన
మరియు విశ్వసనీయమైన
అనాసిన్

బలీయమైనది! అనాసిన్ నొప్పిని త్వరితంగా తగ్గిస్తుంది ఎందువల్ల నంటే ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలను అది ఎక్కువగా కలిగియున్నది.

విశ్వసనీయమైనది! అనాసిన్ డాక్టరు ఇచ్చే విశ్వసనీయమైన ప్రిస్క్రిప్షన్ లాగా ఒక మందుల మిశ్రమం. అందువల్లనే లక్షలాది ప్రజలు అనాసిన్‌ను తీసుకొంటారు మరియు సిఫారసు చేస్తారు.

జలుబులు మరియు ఫ్లూ, తలనొప్పి, నడుము నొప్పి, కండరాల నొప్పి మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd. A/2/8-70

లాంటి వాడిని ముడిపెట్టడం ఏమంత కష్టమయినదిగా కన్పించలేదు సుబ్బమ్మగారికి మొదట. ఎందుకంటే, ఈ రోజుల్లో డబ్బుకున్న మహాత్యం దేనికీలేదు. అంతగా అయితే తనకున్న ఆస్తి రెండు లక్షలకేలానూ తక్కువ కాదు కనుక ఒక లక్షమూట కట్టి నెత్తిన పెట్టి చూపిస్తే చప్పిట్లు ఒప్పుకుంటారని'' ఆవిడ ఉద్దేశ్యం. రెండు మూడు దబ్బపళ్ళు నేరేడు పండులాంటి రాయారుని, నెత్తిమీద వున్న మూటకేసి ఎగాదిగా చూసి, ఎటూ తేల్చుకోలేక, చల్లటి సాయంకాలం వేళ స్కూటర్‌మీద షికారుకు వెళ్ళేటప్పుడు వెనక డబ్బుమూట పెట్టుకుంటే బావుంటుందా? సితాకోక చిలుకను పెట్టుకుని తిరిగితే బావుంటుందా?'' అని మనసులోనే తర్జన భర్జనపడి, చివరకు సీతాకోక చిలుకే గెలిచి, ఆ దబ్బపళ్ళు కాస్తా పెదవి విరిచి పోయేయి. దాంతో ఆవిడకు దబ్బపండులాంటి మనవళ్ళను ఎత్తుకునే యోగంకూడా లేదేమోనని నిరుత్సాహం కలిగింది. కానీ, వెంటనే పట్టుదలకూడా పెరిగి, ఎలాగైనాసరే దబ్బపండులాంటి అల్లుడికోసమే చూస్తోంది. ఉద్యోగం సద్యోగం, ఆస్తి పాస్తి వున్నవాడు తన డబ్బుకి ఎలాగూ లొంగటం లేదని రెక్కల కష్టంతో జీవించే అనసూయమ్మ కొడుకైతే అభ్యంతరం చెప్పడని ఆలోచన చేసింది. ''తనలాంటి ఐశ్వర్యవంతురాలు పిలిచి, పిల్లనిస్తానంటే అనసూయకంతకంటే ఏం కావాలి? ఎగిరి గంతులెయ్యదూ?... మంచిరోజు చూసి, ఈ సంగతి అనసూయ చెవిని వేసి, ఆ మూడుముళ్ళూ త్వరలో వేయించెయ్యాలి?'' అనుకుంది సుబ్బమ్మగారు.

* * *

రాత్రి కామేశ్వరి శేషగిరికి అన్నంవడ్డిస్తూ, ''ఇదిగో, ఏమండోయ్! చూశారా? ఆ అబ్బాయి ఆవిడ కొడుకేటండీ,'' అంది ఆశ్చర్యకరమైన విషయం చెప్తున్నట్లుగా.

శేషగిరి కొంచెం విసుగ్గా ముఖం పెట్టి, ''ఏ అబ్బాయి? ఆవిడ ఎవరు?'' అన్నాడు.

''అదేనండీ! ఆ అబ్బాయే నూతిదగ్గర స్నానం చేయటంలా? అతను అనసూయమ్మ కొడుకేనట!''

''ఊ!'' అన్నాడు విసుగ్గా.

"ఏమీ లేకపోయినా పిల్లాడు లక్షణంగా వున్నాడు. ఏదో చదువుకొనే వుండివుంటాడు" భార్య అలా పరాయి మగాడి గురించిమాట్లాడటం, అందులో అందమైన ఆ కుర్రాడి గురించి మాట్లాడుతూ ఉండటం ఎంత మాత్రం ఇష్టంలేదు శేషగిరికి. కామేశ్వరి మీద బాగా కోపం వచ్చేసింది. అయితే అర్భకుడైన శేషగిరి పైకి కక్కలేక తనలోనే నిభాయించుకున్నాడు. దాంతో కామేశ్వరి వడ్డించిన అన్నం వెగటు కలిగి, అన్నంముద్దలు గొంతు దిగమని మొరాయిస్తున్నాయి. అయితే కామేశ్వరి ఇదేమీ పట్టించుకోకుండా తన ధోరణిలో తాను సాగిపోతోంది.

"అతనికి ఉద్యోగమేమి వుండి వుండదు. అందుకే ఆవిడ అలా రెక్కలు ముక్కలుచేసుకుంటోంది."

"అయితే ఏం చెయ్యమంటావ్?" అని, "కాస్త మిర్చిగ తగిలెయ్!"అన్నాడు కోపంగా. ఇంకొకప్పుడైతే కామేశ్వరి తాచుపాములాగా బుస్ మనేది. ఆ రోజు ఎందుకో శాంతంగానే వుంది.

"ఏమిటా విసుగు? గోంగూర పులుసు కాచేను. మెల్లగా తినండి!" అంటూ కాస్త అన్నం, పులుసు వడ్డించింది. తనకిష్టమైన గోంగూర పులుసు కాచిందనేసరికి కాస్త మనసులోని దుఃఖంకపోయి, స్థిమిత పడ్డాడు.

"నాలుగక్షరం ముక్కలు నేర్చుకున్నవాడికి ఏదో ఉద్యోగం దొరక్కపోదు..." అంటూ మళ్లీ సాగిపోతోంది కామేశ్వరి.

అతని ప్రసక్తి తెచ్చేసరికి కారం రాసుకున్నట్లుగా వుంది శేషగిరికి.

"వాళ్ల గొడవ వాళ్లు చూసుకుంటారు. నీ కెందుకా ఏడుపు?" అన్నాడు విసుగ్గా.

"ఎప్పుడూ దుంపలా ముఖం పెట్టుకుని, ధుమ ధుమ లాడటం తప్ప ఏమీలేదు. మా శకుంతలకి ఈడూ జోడూగా వుంటాడని నా ఏడుపు ?" అంది.

దాంతో స్థిమితపడి, "మీ నాన్న వంటలక్క కొడుక్కి ఇవ్వటానికి ఒప్పుకుంటాడా?" అన్నాడు.

"అయితే ఏం? బస్ కండక్టర్ల కొడుకులు కలక్టర్లు, వంటలక్క కొడుకులు ప్రొబైషనరీ ఆఫీసర్లు అయినవాళ్లు ఎంత మంది లేరు ? లక్షణమైన కుర్రాడు. మంచి ఉద్యోగమే రావచ్చు!" అంది.

భార్య మాట నిజమే అనిపించింది శేషగిరికి. అయితే అంత అందమైన వాణ్ని తనకు తోడల్లుడుగా ఊహించుకోవటం కష్టం అనిపించింది. ఇంతలోనే చటుక్కున గుర్తుకు వచ్చింది. తన చెల్లెలు శారద. అతను కంచంలో చెయ్యి కడుక్కుంటూ, "నిజమే! నాకు తట్టనేలేదు. మీ శకుంతల మాటకేం గానీ, మా శారదకి ఈడూ జోడూగానే వుంటాడు. అమ్మ మొన్న నిష్ఠూరంగా నాన్నగారే వుంటే. దాని మెళ్లో ఈ పాటికి మూడు ముళ్ళూ పడకపోనా అని రాసింది. చూసేవుగా!" అన్నాడు శేషగిరి మంచం మీద నడుం వాలుస్తూ.

"బావుందండోయ్! మా చెల్లెలికని నేనంటూవుంటే మీ చెల్లెలి కంటూ రేమిటి? మా నాన్న పెద్దవాడయి పోయాడు మీకిచ్చిన కట్నం బాపతు అప్పు యింకా తీరలేదు. ఇక దీని పెళ్లి ఎలా చేయగలనా అని బెంగపెట్టుకున్నాడు!" అంటూ పక్కనే మంచం మీద కూర్చుంది కామేశ్వరి.

"మీ నాన్న సంగతి ఆలోచిస్తున్నావు కానీ నా సంగతి చూడవేం? ఇప్పుడు కిరాణాకొట్లో సరుకుల్లాగే పెళ్ళికొడుకుల ధర కూడా రోజు రోజుకీ పెరిగిపోతోంది. సరుకులంటే కొనడం మానెయ్యగలం కాని, పెళ్లిచెయ్యటం ఎలా మానేస్తాం చెప్పు? ఈవిడైతే ఓ వెయ్యి నూట పదహార్లు లాంఛనా లిస్తామంటే సంతోషంగా ఒప్పుకుంటుంది. నా బరువు తీరితే, నీ బరువు తీరినట్లు కాదా ? కాముడూ! మీ నాన్న తిప్పలేవో మీ నాన్న పడతాడు. కానీ. మంచిరోజు చూసి, ఆవిడని కదుపుదూ!" అన్నాడు బతిమాలుతున్నట్లుగా.

కానీ కామేశ్వరి ఒప్పుకోలేదు. "అలా ఏం కుదరదు ! మా చెల్లెల్ని తీసుకురమ్మని రేపే మా నాన్నకు ఉత్తరం రాసేస్తాను."

"అయితే! మా చెల్లెల్ని తీసుకురమ్మని మా అమ్మకి రేపే ఉత్తరం రాసేస్తాను!" అంటూ ఇద్దరూ కాసేపు వాదించుకుని, చివరికి ఇద్దర్నీ చూపించి, ఎవరు నచ్చితే వాళ్లనివ్వాలని ఓ ఒప్పందానికి వచ్చి పడుకున్నారు.

అదే సమయంలో సౌదామిని కిటికీలోంచి భాస్కరం గదివైపు చూసింది. భాస్కరం అప్పుడే బయటనుండి వచ్చాడు కాబోలు, పేంట్, షర్టు విప్పి లుంగీ. బనీను వేసుకుని ఆరుబయట నులకమంచం వాల్చుకుని ఆకాశం కేసి, చూస్తూ, పడుకున్నాడు. వెన్నెలలో అతని ముఖం మరింత అందంగా కనిపించింది సౌదామినికి. వాళ్ల వూరు కరణం గారబ్బాయి కానీ కట్నం లేకుండా పెళ్లి చేసుకుంటానని వస్తే, 'నా సుఖం నేను చూసుకొనిపోతే, తమ్ముడిగతి, నీ గతీ ఏంకాను? తమ్ముణ్ని వాడి కాళ్లమీద వాణ్ని నిలబెట్టే వరకు పెళ్లి చేసుకోను" అంటూ ప్రగల్భాలు పలికింది.

"వయసులో వున్న పిల్లవు. అసలేరోజులు మంచివి కావు. అంత బస్తీలో ఒంటరిగా ఎలా వుంటావ్?" అంటూ తల్లి వద్దంటున్నా, పోట్లాడి, "ఎంతలోకి తమ్ముడి పరీక్షలైపోతాయ్ తరువాత మీరు వచ్చేద్దురు గాని ఈలోగా నేనేమీ అయిపోనులే."అంటూ బస్తీలో ఉద్యోగంలో చేరి, మూడు నెలలు అయిందో లేదో, సౌదామిని ఆ వయస్సులోని ప్రభావమేమో, కిటికీలోంచి అతన్ని అలా చూడగానే, వింత వింత ఊహలు కలిగి,రంగు రంగులకలల్లో తేలిపోవటం మొదలు పెట్టింది.

ఇంతలోనే అనసూయవచ్చి, "ఒరేయ్ భాస్కరం! అన్నం తిన్నావా? అంటూ అడగటం వినిపించింది. "లేదు" అంటూ అతను లోపలికి వెళ్ళాడు. కొంతసేపటికి అతను మళ్ళీ మంచంమీద పడుకుని, చుక్కల్ని లెక్క-



పెడుతున్నాడు. ఆమె కూడావచ్చి; మంచం ప్రక్కన చతికిలబడి, కొడుక్కి మెల్లగా ఏదో చెప్తోంది. అతను చుక్కల్ని లెక్కపెడ్తూనే వింటున్నాడు. ఆమె మాట్లాడుతూ, కళ్ళు తుడుచుకుంటూ వుండటం కనిపించింది, సౌదామినికి. కొంతసేపటి వరకు అలానే చూస్తూ, కిటికీ దగ్గర నిలబడ్డ సౌదామినికి కాళ్ళు పీకినట్లై, మంచంమీద వాలిందన్న మాటేగానీ, ఆలోచనలన్నీ అతనిమీదే వున్నాయి. "ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో రిజిష్టర్ చేయించుకున్న నిరుద్యోగి అయి వుంటాడు. అందుకే ఆ తల్లి అలా బాధ పడ్తోంది. ఈ రోజుల్లో ఉత్తరమో, దక్షిణమో లేందే ఉద్యోగం దొరకదని తెలియదులా వుంది, పాపం! తను ఉద్యోగం కోసం ఎన్ని తిప్పలుపడింది? అతనిమీద అమాంతం జాలి పుట్టుకు వచ్చింది. తను పన్జేసే ఆఫీసులో ఏదో వేకెన్సీ ఉన్నట్టు వింది. ఆఫీసరు మంచివాడే! ఆయనతో చెప్పి, ఆ ఉద్యోగం ఇతనికి ఇప్పిస్తే ఆవిడ చాలా సంతోషిస్తుంది. ఆమె కష్టాలు కూడా గట్టెక్కుతాయ్! అప్పుడు తనంటే అతనికి, ఆవిడకు కూడా మంచి అభిమానం ఏర్పడుతుంది. ఆ అభిమానం ప్రేమగానూ, తర్వాత పెళ్ళిగానూ ఎందుకు మారకూడదు? ఇద్దరం కలిసి ఆఫీసుకు వెడ్తే కొక్కిరాయి ముఖం సుబ్బారావు, ఆవకాయ డొక్కు కామేశ్వరరావు తెగ ఉడుక్కు చస్తారు. తను చేరినప్పటి నుంచి చూస్తోంది. వెధవ వెకిలి చేష్టలూ వాళ్ళూనూ! ప్రేమించారుట!...పెళ్ళి చేసుకోవాలిట వీళ్ళ ముఖాలికి అదొక్కటే తక్కువైంది!" ఆ క్షణంలోతల్లిని, తమ్ముణ్ణి, తన ప్రతిజ్ఞలని మరచిపోయి, రేపే ఆఫీసర్ని కలుసుకొని, వేకెన్సీ సంగతి అడగాలి అనుకుంటూ, నిద్రలోకి జారిపోయింది.

* * *

మర్నాడు సుబ్బమ్మగారు స్నానంచేస్తూ, అనసూయమ్మ పెళ్ళికి వెడ్తూ వుండటంచూసి "అనసూయమ్మా! ఇక నీకీ తిప్పలు ఎన్నాళ్ళో వుండవులే! తెల్లవారేసరికి జడ్జీగారింటికి పోయి, వంటలు వండి రెక్కలు ముక్కలు చేసుకోనక్కర్లేదు. త్వరలోనే తాయారు మెళ్ళో భాస్కరంచేత మూడు ముళ్ళూ వేయించేస్తే, నా ఇంట్లోనే నాకూ నా బిడ్డకి ఇంత ఉడకేసి పడేసి, నువ్వింత తిని, ఓ మూల క్రిష్ణా రామా అనుకుంటూ కాలం వెళ్ళబుచ్చమ్మ!" అనుకుంటూ కళ్ళతోనే సానుభూతిని ప్రకటిస్తూ, మనసులోనే అనసూయమ్మమీద బోలెడంత జాలిపడిపోవడం మొదలు పెట్టింది, సుబ్బమ్మగారు.

ఆరోజు వంట్లో నలతగా వుండి, ఆఫీసుకు శలవు పెట్టి, ఇంట్లోనే ఉన్న సౌదామిని మిట్టమధ్యాహ్నంవేళ భాస్కరం బయటనుండి రావటంచూసి, "ఉద్యోగంకోసం కాళ్ళు అరిగేలా మండుటెండలో ఎక్కడెక్కడ తిరుగుతున్నావో! ఎండలో తిరిగి తిరిగి, నీ ముఖం కందిపోవటం నేను చూడలేను భాస్కరం! రేపే ఆఫీసర్ని కలుసుకుని, ఆ ఉద్యోగం నీ కొచ్చేలా చూస్తాను!" అనుకుంటూ మనసులోనే జాలిపడుతూ,వాపోవటం మొదలు పెట్టింది. కామేశ్వరి వంటింట్లో పని పూర్తి చేసుకుని, చంటిదాన్ని పక్కలో వేసుకుని, పడుకొని, "రేపే మంచిరోజు. అనసూయమ్మని కలుసుకొని, నాన్నకు శకుంతలను తీసుకురమ్మని ఉత్తరం రాయాలి!" అనుకుంది.



శేషగిరి ఆఫీసులో కూర్చుని "గుమాస్తాగాడిని, ఇంతకంటే మంచి సంబంధం ఎక్కడ నుండి తేగలను? అయినా ఈ రోజుల్లో ఎక్కడ చూసినా ఆడపిల్లల పుట్టేగదా! కన్ను పొడుచుకు చూసినా పెళ్ళికొడుకులు కనిపించటంలేదు. భగవంతుడి దయ వలన శారదకీ సంబంధం ఖాయమైతే నా బాధ్యతా తీరుతుందీ, అమ్మా సంతోషిస్తుంది." అనుకున్నాడు.

* * *

అసలే వేసవికాలం. ఆ రోజు ఎండ మరీ ఎక్కువగా వుందేమో రాత్రయినా వేడిగా ఒకటే ఉక్కపోతగా వుంది. సుబ్బమ్మగారు, తాయారు ఉక్కపోతకి ఒకటే ఆపసోపాలు పడుతూ, ఇంట్లో పడుకోలేక, బయట చప్టాలో మంచాలు వేసుకుని పడుకున్నా మధ్య మధ్య దోమలు చిటుకూ చిటుకూ కుడుతూవుంటే, నిద్ర పట్టక, మంచంమీద అటూ ఇటూ దొర్లుతున్నారు.

ఉన్న కాస్త చప్టాలోనే శేషగిరి మంచం వేసుకుని, ఆఫీసు పనితో అలసిపోవటం వలన అంత ఉక్కపోతలోనూ అప్పుడే నిద్రపోయేడు. ఆ ఉక్కపోతకి కామేశ్వరి పిల్లలిద్దరూ నిద్రపోకుండా, గుక్కపట్టి ఏడుస్తుంటే, సముదాయించలేక, సతమత మవుతూ. ఇక లాభం లేదని, గది తలుపు తెరిచి, గుమ్మానికి మధ్యస్థంగా సగం మంచం బయటికి, సగం మంచం లోపలికి వచ్చేలాగా ఆ కాస్త చోట్లోను మంచాన్ని ఎలాగో ఇరికించి విసినకర్రతో పిల్లలిద్దరికి విసురుతూ పడుకుంది.

భాస్కరం తన మామూలు చోట్లో నులక మంచం మీద పడుకుని మామూలుగా చుక్కల్ని లెక్కపెడుతున్నాడు. అనసూయమ్మ అతని ప్రక్కనే చాప పరుచుకొని, కొడుకుతో ఏదో మెల్లిగా మాట్లాడి, చాప మీద పడుంవాల్చింది. సౌదామిని పత్రిక పట్టుకుని, పేజీలు త్రిప్పుతూ మధ్య మధ్య కిటికీలోంచి భాస్కరం కేసి చూస్తూ,కొంతసేపటికిపత్రికతోనే విసురుకుంటూ మంచం మీదవాలింది.

* * *

ఓ నడిజాముదాకా ఎవ్వరికీ నిద్ర

(44వ పేజీ చూడండి)

మే డి పం డు

(10వ పేజీ తరువాయి)

పట్టనేలేదు. ఏప్పుడు తెల్లవారిందో అప్పుడే సూర్యుడు కళ్ళల్లోకి పొడుస్తున్నాడు. కలలో సౌదామిని ఇంకా భాస్కరం వళ్లో తల పెట్టుకుని డ్యూయెట్ పాడుతూనే వుంది.

సుబ్బమ్మగారు "అబ్బా! ఎంత ఎండె క్కింది!" అంటూ ఉలిక్కిపడి లేచింది. గుమ్మానికి తగిలించిన తాళాన్ని చూసి "అయ్యో! రాత్రి తాళం త్రిప్పటం మరిచి పోయినట్టున్నాను!" అనుకుంటూ గొళ్ళెం తీసి, ఇంట్లోకివెళ్ళి, మొగుడి ఫొటోకిదండం పెట్టుకుని, పెరట్లోకి వెళ్ళింది. రోజూలా భాస్కరం నూతిదగ్గర కనిపించలేదు. కానీ



"నా పంట నాట్యమాడుతూంది... జై కిసాన్ ఎరువుల నుండి వచ్చు ధనలాభం చూస్తూ!"

"నేను నా భూమికి తగిన మోతాదులో జై కిసాన్ ఎరువులను వేస్తాను. దీనివల్ల భూమి నాకత్యధిక పంటలనిస్తుంది! వివిధ భూములకు, పంటలకు అనువైన అత్యధిక పోషక ఆహారం జై కిసాన్ ఎరువులందున్నది. ఇవి "జై కిసాన్" చిహ్నం గల ప్రకాశవంతమైన పసుపు రంగు జువారి షాపులలో సులభంగా దొరుకును".

జై కిసాన్...యూరియా, యూరంఫాస్, సంపూర్ణ
అధిక దిగబడులకు, అధిక లాభాలకు
అత్యంత శక్తివంతమైన ఎరువులు

JAI KISAAN

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు— కర్నూలు, సికింద్రాబాదు పంజిం, బెంగళూరు, హుబ్లి, నాగపూరు, పూనా.

లింటాస్ ZUA.47-140 TL

అనసూయ నెత్తిన చెయ్యిపెట్టుకుని, దిగులుగా గుమ్మంలో కూర్చునివుంది. రోజూ ఈపాటికల్లా జడ్జీగారింటికి వెళ్ళిపోయే అనసూయ అలాకూర్చుని వుండటం ఆశ్చర్యమేసింది. సుబ్బమ్మగారు అవిడతో మాట్లాడటానికి ఇదే అదుననుకుని "అనసూయమ్మగారూ! ఏం అలా కూర్చున్నారు?" అంటూ పలకరించింది.

"అబ్బే. ఏమిటోనండీ! మనసు బాగాలేక కూర్చున్నానండీ!"

కొడుక్కి ఉద్యోగం దొరక్క అలా అంటోందని. "రేపటి నుండి నువ్వలా దిగులు పడక్కర్లేదులే!" అని సుబ్బమ్మ మనసులో అనుకొని, "మొన్నటి వరకు మీకసలు అబ్బాయి ఉన్నట్లే తెలియదండీ!" అంది తన ప్రస్తావనకు నాందిగా.

"ఆ. ఏం అబ్బాయి లెండి! చెప్పుకుంటే సిగ్గుచేటు! నా కడుపున చెడబుట్టాడు!" అంది బాధగా.

"అదేమిటి? ఉద్యోగం దొరకనంత మాత్రాన నిక్షేపంలాంటి పిల్లాడ్ని పట్టుకుని, అలా అంటోంది!" అనుకుని, సుబ్బమ్మగారు "రోజులొక్కలా వుండిపోవు లెండి! ఎంతలోకి మారాలి!" అంది.

సుబ్బమ్మగారు ఆప్యాయంగా సానుభూతి వాక్యాలు పలికేసరికి అనసూయకి కడుపులో వున్న దుఃఖమంతా ఒక్కసారి పైకివచ్చేసింది

"హరిశ్చంద్రుడిలాంటి ఆయన ఈ దౌర్భాగ్యుడి మూలంగా కుళ్లి కుళ్లి ప్రాణాలు వదిలేసినా కష్టలేసి చావక ఇన్నాళ్లూ రెక్కలు ముక్కలు చేసుకుంటూ బ్రతికి వున్నాను. ఆ సంగతి ఆ దౌర్భాగ్యుడు గ్రహిస్తేగా, యిక నుంచైనా ఆ పాడుబుద్ధి మాని, కష్టపడి నీతిగా బ్రతకరా అని మూడు రోజుల బట్టి నెత్తీ నోరూ కొట్టుకొని చెప్తున్నానండి! వినినట్లే విని: ఈ రోజు మళ్లీ మాయమైపోయాడండీ!" అంటూ అనసూయమ్మ కళ్లనీళ్లు పెట్టుకుంటూ చెప్పుకుపోతూ వుంటే సుబ్బమ్మగారికి ఏమీ అర్థంకావటం లేదు. అయోమయంగా చూస్తూ,

"ఎక్కడికి మాయమయ్యేడు?" అంది.

"అయ్యో రాత! ఎక్కడికని చెప్పనమ్మా? చిన్నప్పుడు ఆ తండ్రి నాలుగక్షరంముక్కలు నేర్చుకుంటే నిక్షేపంగా బ్రతకవచ్చురా" అని స్కూలుకి పంపితే, అక్షరం ముక్కలు అబ్బలేదు కానీ, దొంగ చచ్చినాళ్ల సావాసాలబ్బి, దొంగవచ్చినాడయిపోయి. ఓ రోజు ఇంట్లో వున్న నాలుగు డబ్బులూ మూట కట్టుకుని, ఎక్కడికో మాయమయి పోయాడు. ఆయన వెతకగా వెతకగా ముదనష్టపువాడు జైల్లో వున్నట్లు తెలిసి, కుళ్లిపోయి, ఉన్న ఊళ్ళో తలెత్తుకోలేక, చేసే పంతులు ఉద్యోగం మానేసి, ఈ ఊరు వచ్చేసామమ్మా! ఆ బెంగలోనే ఆయన మంచమెక్కితే నేను పొట్టకోసం జడ్జీగారింట్లో వంటక్కుదిరేను. ఏడాది క్రితమే ప్రాణాలొదిలేశారు. తండ్రిపోయిన మూడు రోజులకు ఎక్కడనుండి వూడి పడ్డాడో వెధవ. ఓ వారం వుండి మళ్లీ మాయమయ్యేడు. మళ్లీ మూడు రోజుల క్రితం వూడిపడ్డాడు. ఆ జడ్జీగారు ఏదో పని ఇస్తామన్నారు. ఇక నుంచైనా బుద్ధిగా వుండరా అని చిలక్కి చెప్పినట్టు చెప్పాను. ఆ భగవంతుడు అంద మిచ్చాడు కానీ, ఎందుకూ? గుణమివ్వలేదమ్మా! వత్తి మేడిపండు! తెల్లారి లేచి చూస్తే మంచంమీద లేడు! ఇంట్లోకి వెళ్లి చూస్తే పెట్టె తెరిచి వుంది! నేను రెక్కల కష్టంచేసి, మూటకట్టిన డబ్బులు మూట లేదు! వాడసలు పుట్టకపోయినా బాగుండును. అనుకుంటూ మనసు బాగాలేక అలా కూర్చున్నాను!" అంటూ కళ్లనీళ్లు కార్చేస్తోంది, అనసూయమ్మ. ఈ కథ విని సుబ్బమ్మగారు "యింకా నయం'! అనుకుంటూ నూతిదగ్గర ముఖం కడుక్కొని, ఇంట్లోకి వెళ్లేసరికి, ప్రొద్దుటే సంగీత సాధన చేస్తే గొంతుబాగా సాగుతుందని మాష్టారు చెప్పటం చేత తాయారు మామూలుగా హార్మోనీ ముందు కూర్చుని, సా.పా.సా.ల శ్రుతి కలపటానికి ప్రయత్నిస్తోంది. సుబ్బమ్మగారు తాయారు కేసిచూసి, "సీ సా. పా. సాలు చట్టుబండలు కానూనీ చెవుల బుట్ట లేవే?" అంది. తాయారు ఉలిక్కిపడి, చెవులు తడుముకుంటూ లేచి పక్కలోకాని పడ్డాయేమో అనుకుంటూ పక్క బట్టల దగ్గరికి వెళ్లింది.

అప్పుడే లేచినకామేశ్వరి అలవాటు చొప్పున మంగళసూత్రాలు కళ్ళకద్దుకోవడానికి మెళ్లో తడుముకుంటే లేదు! పచ్చడిపచ్చలా అరిగిపోయిన నానుతాడు పెరిగిపోయిందేమో అనుకుంటూ నిద్రపోతున్న చంటిదాన్ని లేవదీసి, కూర్చోపెట్టి, చిరుగుల బొంతను కంగారుగా దులుపుతోంది. దాంతో నిద్దట్లో చంటిది ఆరునొక్కరాగం ఆలాపించటం మొదలు పెట్టింది. ఈ హడావుడికిశేషగిరినిద్రలేచాడు.

కలలో డ్యూయెట్ ఆపేసి సౌదామిని



కూడా ఉలిక్కిపడి లేచి తలుపుకేసి చూసి, "అయ్యో! రాత్రి గడియవేయటం మర్చిపోయినట్లున్నాను!" అనుకుంటూ గూట్లో వెంకటేశ్వరుని పటం దగ్గరకు వెళ్లి, చేతులెత్తి నమస్కరించుకుంటూ వుండగా రెండు రోజుల క్రితం జీతం తీసుకుని "అమ్మకి డబ్బు పంపాలి!" అనుకుంటూ ఆ పటం దగ్గర పెట్టిన పర్సు కనిపించలేదు! ఆతృతగా ఇల్లంతా కలియ తిరుగుతోంది.

ఆదేసమయంలో సుబ్బమ్మగారికి చటుక్కున భాస్కరం గుర్తుకువచ్చి గాభరాగా భోషాణం పెట్టె దగ్గరకు వెళ్లింది. పెట్టె తాళంతీసి వుంది! గుండె గభేలుమని పెట్టె తెరిచి చూస్తే బుట్టల గొలుసు, కాసుల పేరు లేవు! సుబ్బమ్మగారు గుండెలు బాదుకుంటూ "అనసూయమ్మ తల్లోయ్! నీ కొడుకు నా కొంపగుల్లచేసి పోయాడమ్మోయ్!" అంటూ పెరట్లోకి వచ్చిపడింది. దాంతో చిరుగులబొంత దులుపుతున్న కామేశ్వరి, శేషగిరి, గదిఅంతా కలియ తిరుగుతున్న సౌదామిని, పక్కబట్టలు దులుపుతున్న తాయారు ఎక్కడివక్కడ వదేసి పెరట్లోకి వచ్చి పడ్డారు.

అనసూయమ్మ చటుక్కున లేచి నిలబడి ఆ దొంగచచ్చినాడు ఈసారి వచ్చేడంటే నేనే పోలీసుల కప్పచెప్పి. ఉరి తియ్యమని చెప్పి నా కసలు పుట్టలేదనుకుంటాను. పుట్టినా పురిటిలోనే సంధికొట్టుకు పోయేడనుకుని, ఓ ఏడుపు ఏడ్చి వూరుకుంటా! అంటూ కొడుకు మీద వున్న కసిఅంతా వెళ్లగక్కేసి నాసంగతి జడ్జీగారి నడగండమ్మా! అంటూ జడ్జీగారింటికి బయలు దేరింది.

సుబ్బమ్మగారికి ఇక నోరు రాలేదు! శేషగిరికి జాలివేసింది. భాస్కరం. రూపురేఖలు మాత్రమే ఆనవాళ్లు చెప్పి- పోలీసు రిపోర్టు ఇచ్చేడు. కానీ, ఆ రాత్రే అన్నీ మూటకట్టుకుని, భాస్కరం బొంబాయి రైలు ఎక్కేసినట్టు ఎవరికి తెలుసు?!